
నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

# ఛీ. గప్ చుప్



- బియ్యం స్మగ్లర్ల అడ్డాగా ఉమ్మడి నిజామాబాద్
- రేషన్ బియ్యం అక్రమ రీసైక్లింగ్
- రైస్ మిల్లర్ల బరితెగింపు
- దళారులతో కలిసి దొంగదందా
- దొడ్డిదారిలో మహారాష్ట్రకు తరలింపు
- నల్ల బజారులో అమ్మకం
- లిక్కర్ కంపెనీలతో కుమ్మక్కు
- మత్తులో సివిల్ సప్లయ్ శాఖ
- అక్రమార్కులకు లీడర్ల వత్తాసు

**రేషన్ డీలర్ల చేతివాటం...దళారుల దగా... రైస్ మిల్లర్ల దోపిడీ... వ్యాపారుల అక్రమాలు... అధికారుల అవినీతి...ప్రజా ప్రతినిధుల అలసత్వం... లబ్దిదారుల అమాయకత్వం కలగలిసి రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. అక్రమాల ఊడల్లో..అవినీతి పర్వంలో.. నిర్లక్ష్యపు నీడల్లో బియ్యం స్మగ్లింగ్ జోరుగా సాగుతోంది. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్టు అక్రమార్కులు బియ్యం రీసైక్లింగ్ దందా పంచుకుంటున్నారు. రాష్ట్ర సరిహద్దులు దాటించి, అందినంత దోచుకుంటున్నారు.**

**నిజామాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో సుమారు 7.80లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. దాదాపు 3,900మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ జరుగుతోంది. కరోనా సమయం నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా మరో ఐదు కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇక్కడే అక్రమార్కులు కన్నేశారు. బియ్యం స్మగ్లింగ్ పై పావులు కదిపారు. రేషన్ డీలర్లతో కుమ్మక్కు అయ్యారు. ప్రతి రేషన్ డీలర్ పరిధిలో దళారులను పెట్టారు. లబ్దిదారుల అమాయకత్వం, అవసరాలు ఆసరాగా తీసుకొని బియ్యం సేకరణకు దిగారు. రీసైక్లింగ్ దందాకు పాల్పడుతున్నారు. అంతరాష్ట్ర స్మగ్లింగ్ కు తెరలేపారు. సరిహద్దు ప్రాంతాలే కేంద్రంగా పావులు కదుపుతున్నారు.

### డీలర్లతో ఒప్పందం ... దళారులతో వస్తు మార్పిడి:

రేషన్ డీలర్లకు ఒప్పందం మేరకు తూకంలో మోసం చేసినా, లబ్దిదారులు తీసుకొని, లబ్ధిదారులకు బేరం కుదుర్చుకున్న మిగులు బియ్యాన్ని వ్యాపారులకు, మిల్లర్లకు పంపిస్తున్నారు. మరోవైపు అక్రమార్కులు ఏర్పాటు చేసుకున్న దళారులు రేషన్ బియ్యం దొడ్డిదారిన సేకరిస్తున్నారు. లబ్దిదారుల పరిచయాలతో తక్కువ ధరతో నేరుగా కొనేయడం లేదంటే అటుకులు, పేలాలు, పుట్నాలు పేరిట వస్తు మార్పిడి పద్దతిలో తీసుకోవడం చేస్తున్నారు. అంటే డబ్బులతో సంబంధం లేకుండా రేషన్ బియ్యం తీసుకొని అటుకులు, పేలాలు, పుట్నాలు ఇస్తున్నారు. పేదల అవసరం, అమాయకత్వంతో స్మగ్లింగ్ కావాల్సిన బియ్యం సేకరణ గ్రామ, పట్టణాల్లో సులువుగా జరుగుతోంది.

### దొడ్డిదారులెన్నో:

అక్రమంగా సేకరించిన బియ్యాన్ని డీలర్లు, దళారులు మిల్లర్లకు, వ్యాపారులకు కమీషన్ లెక్కన ఇస్తున్నారు. అందినంత సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడ అక్రమాల కోణం మారుతోంది. ఇలా సేకరించిన బియ్యాన్ని మిల్లర్లు రీసైక్లింగ్ చేసి, మళ్ళీ ప్రభుత్వానికి లేవి కింద ఇస్తున్నారు. పాలిష్ అయిన ఈ బియ్యం తిరిగి రేషన్ దుకాణాలకే చేరేలా చూస్తున్నారు. వ్యాపారు లేమో అధిక ధరలకు పక్క రాష్ట్రాల్లో అమ్మేస్తున్నారు. అయినకాడికి దండుకుంటున్నారు. పలుసార్లు బియ్యం పాలిష్ కావడంతో సన్న బియ్యంగా మారుతున్నాయి. ఇవేమీ తెలియని లబ్దిదారులు తమకు సన్న బియ్యం ఇచ్చారని సంబర పడటం విశేషం.

### బోధన్, బాన్సువాడనే ఎందుకంటే:

బియ్యం స్మగ్లింగ్ కు బాన్సువాడ, బోధన్అడ్డాగా మారాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాలు అంత రాష్ట్ర సరిహద్దులుగా ఉన్నాయి. అంతేకాకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు అతి దగ్గరగా ఉంటాయి. జరుగుతున్న అక్రమాలపై ఎవరి కన్ను ఇక్కడ పడదనే భావన స్మగ్లర్లలో లేకపోలేదు. అందుకే బియ్యం స్మగ్లర్లు బోధన్, బాన్సువాడలను అక్రమాలకు కేంద్రంగా ఎన్నుకున్నారు. కొన్ని సందర్భాల్లో కామారెడ్డి, జుక్కల్, ఎల్లారెడ్డి, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల స్మగ్లర్లు సేకరించిన సబ్సిడీ బియ్యాన్ని బాన్సువాడ, బోధన్ ప్రాంతాలకే తరలిస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా, స్థానిక రైస్ మిల్లుల్లో రీసైక్లింగ్ చేస్తున్నారు. లేవి బియ్యం కింద మారుస్తున్నారు. చెక్ పోస్టుల కళ్లుగప్పి పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. కోటగిరి, మద్నూర్, జుక్కల్, బోధన్ మండలాల మీదుగా సరిహద్దులు దాటిస్తున్నారు. మహారాష్ట్రలోని ఓ లిక్కర్ కంపెనీకి చేరవేస్తున్నారు. అక్కడ అధిక ధరలు పొందుతూ, అక్రమార్జనకు పాల్పడుతున్నారు.

### సాక్షాలివిగో:

- ఈ నెల 18న పీడీఎస్ బియ్యం నిజామాబాద్ నగరంలోని అహమ్మద్ పూర కాలనీలో పోలీసులు పట్టుకోవడం జరిగింది. అజ్ఞాత వ్యక్తుల సమాచారం మేరకు అక్రమ బియ్యం రవాణా వాహనం పట్టుబడటం విశేషం.
- బిక్నూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డిలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం వాహనాన్ని ఎస్ఐ ఆనంద్ పట్టుకున్నారు. వాహనం స్వాధీనం చేసుకొని సంబంధిత రైస్ మిల్లర్లయిన ముగ్గురిపై కేసు నమోదు చేశారు.
- వారం రోజుల కిందట వర్ని మండల కేంద్రంలో దొడ్డిదారిలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్పెషల్ పార్టీ పోలీసులు పట్టుకొని, వాహనం స్వాధీనం చేసుకున్నారు.
- బిచ్కుంద మండల కేంద్రంలో పోలీసులు అక్రమ బియ్యం తరలింపును అడ్డుకొని, 26సంచుల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగింది.
- మూడు నెలల కిందట కోటగిరి మండల పరిధిలో తహసీల్దార్ దాడులు జరిపి, 20క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకోవడం జరిగింది.

### అందరూ దొంగలే..

బియ్యం స్మగ్లింగ్ లో అందరూ దొంగలే అన్నట్టుంది వ్యవహారం. అక్రమ దందా తెలిసినా అధికారులు లంచాల మత్తులో పట్టించుకోవడం లేదు. ప్రజా ప్రతినిధులు చందాల, ప్రలోబాల పర్వంలో దొంగలకు వత్తాసు పలకడం విశేషం. దీంతో ఆకస్మిక తనిఖీలు కరవయ్యాయి. పర్యవేక్షణ కొరవడింది. నిఘా లోపించింది. అజమాయిషీ లేకుండా పోయింది. స్మగ్లర్లు ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్నారు. దాదాపు బహిరంగంగా నల్ల బజారు వ్యాపారం చేస్తున్నారు. ఎవరిని లెక్క చేయడం లేదు.కాగితాలపై రైస్ మిల్లులు చూపించి, లేవి పేరుతో అనుమతులు పొంది, రేషన్ బియ్యం స్వాహా చేయడం చూస్తే రైస్ స్మగ్లింగ్ ఏ స్థాయిలో ఉందో చెప్పొచ్చు. అధికారులు నామమాత్రపు కేసుల కోసం, స్మగ్లింగ్ విభేదాలతో కేసులు నమోదు అయినవి చూస్తేనే , బియ్యం దందా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

## భూ వివాదం.. వ్యక్తి హత్య



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండల శివారులో ఓ వ్యక్తిని అత్యంత దారుణంగా హత్య చేసి నిప్పంటించిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని కాట్రియాల గ్రామానికి చెందిన కాసు జగదీష్ అనే వ్యక్తి గత పది సంవత్సరాలుగా ముంబైలో జీవనం సాగిస్తున్నాడు. అతనికి గ్రామంలో ఉన్న వ్యవసాయ పొలంను అదే గ్రామానికి చెందిన కోరే సాయిలుకు కౌలుకు ఇచ్చాడు. కాగా కౌలు చేస్తున్న సాయిలు జగదీష్ యొక్క భూమిని అమ్ముతావని అడుగగా అమ్ముతానని సూచించడంతో ముంబై నుంచి ఐదు రోజుల క్రితం భూమి అమ్మేందుకు గ్రామానికి వచ్చాడు. భూమి కొనెందుకు సాయిలు ముందుకు రాగా, తాను అనుకున్న ధర రాకపోవడంతో జగదీష్ భూమి విక్రయించే విషయంలో ఆలోచిస్తానని చెప్పడంతో, ఎలాగైనా భూమిని కొనుగోలు చేయాలని జగదీష్ కు బిక్కనూర్ మండల శివారులో మద్యం తాగించి సాయిలు హత్య చేశాడు. ఆపై అనుమానం రాకూడదనే ఉద్దేశంతో పెట్రోల్ పోసి నిప్పట్టించాడు. సోమవారం గుర్తుతెలియని మృతదేహం లభించడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా సిఐ తిరుపయ్య, ఎస్సై ఆనంద్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో కేసును ఛేదించారు ఈ మేరకు శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## ప్రాథమిక సహకార సంఘా వారోత్సవాలు

**నవీపేట్, ప్రభాతవార్త, నవంబర్ 14**
నవీపేట్ మండలంలోని బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మగ్గారి హన్మాండ్లు ఆధ్వర్యంలో సోమవారం 69వ, అఖిల భారత సహకార వారోత్సవల్లో భాగంగా సంఘ ఆవరణలో ఏడు రంగుల సహకార జెండాను ఎగురవేసి సహకార గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు విజయ్,అంజాగౌడ్, ప్రదీప్ రావు,సీఈవో రమేష్, సహకార సిబ్బంది మొదలయ్య, మురళి,రాజేందర్,సంతోష్,రైతులు తదితరులు, పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో బాలల దినోత్సవ వేడుకలు



**బాన్సువాడ నవంబర్14 ప్రభాతావార్త.**
సోమవారం బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులచే వివిధ నృత్య ప్రదేశాలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి బాలలకు ఉత్తేజాన్ని నింపారు. నియోజకవర్గంలోని బీర్కుర్, నసురుల్లాబాద్ ,కోటగిరి, రుద్రూర్, వర్ని, మోస మండల ,గ్రామీణ ప్రాంతాల్లో కూడా బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను బాలికల దినోత్సవం సందర్భంగా నూతన వస్తువుల వస్త్రాలు ధరించి వారిని ఆరాధించారు. బోర్లమ్ ప్రాథమిక పాఠశాలలో చిల్డ్రన్స్ డే(భారతదేశ మొదటి ప్రధాన మంత్రి పుట్టినరోజు)ను ఘనంగా జరుప ుకున్నారు. ఆనంతర%శీ% విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాంచందర్ మాట్లాడుతూ పిల్లలపైన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ,ఆయనకు పిల్లలంటే ఎంతో ఇష్టమని ,దేశ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేసిన మహానియుడని, అందుకే ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రజనీకాంత్, అయ్యల సంతోష్,స్వప్న,మౌనిక పాల్గొన్నారు.

## నెహ్రూ ఆశయ సాధనకు కృషి చేయాలి



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరూ దేశ మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ ఆశయ సాధనకు కృషి చేయాలని డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి బద్ధం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, పార్టీ నాయకులు మద్దూరి రవి,కోటాను స్వామి, దుర్గయ్య, రాజేశ్వరి, హెూటల్ సిద్ధ గౌడ్ పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

## పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సంబురాలు

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



పట్టణంలోని సిద్ధార్థ విద్యాలయంలో సోమవారం దేశ తొలి ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి సుధాకర్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ గౌడ్ మరియు డైరెక్టర్లు మోహన్ గౌడ్, బుచ్చగారి రవి, సలీం మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 'అంగన్వాడీ టీచర్‌లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి'

**బాన్సువాడ నవంబర్ 14 ప్రభాతావార్త.**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ లను,ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏ ఐ ఎస్ బి ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి, జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరాల తరబడి చిన్న పిల్లలకు,ప్రజలకు సేవ చేస్తున్న అంగన్వాడీ టీచర్ లను,వర్కర్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా వెంటనే గుర్తించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేశారు.రిటైర్మెంట్లకు దగ్గరగా ఉన్న అంగన్వాడీ టీచర్ లకు పది లక్షలు,ఆయాలకు ఐదు లక్షల రూపాయలు చెలించాలని , జీవితంలో సగభాగాన్ని పెన్షన్ గా చెలించాలని ఆయన పేర్కొన్నారు.అర్హత కలిగిన టీచర్ లకు,ఆయాలకు ప్రమోషన్లు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వని కోరారు.అర్హత కలిగిన టీచర్ లకు,ఆయాలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇండ్లు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వని కోరారు.

## బిజెపిలో చేరికలు



**భిక్కనూర్, ప్రభాతవార్త:**
పట్టణానికి చెందిన 15 మంది యువకులు సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డి గారి రమేష్ రెడ్డి, ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు నరేంద్ర మోడీ, బిజెపి పార్టీలకు అనుకూలంగా నినాదాలు చేశారు. బిజెపిలో చేరిన వారిలో ఉప్పర రమేష్, మేదరి మహేష్, జేపీ హరీష్, బండి బాలకృష్ణ, గంగాల శివ, నీల నవీన్, బండి ప్రవీణ్, బత్తుల స్వామి, గంగల నందు, గడ్డం మనోజ్, గందం నరేష్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రాథమిక సహకార సంఘ వారోత్సవాలు

**నవీపేట్, ప్రభాతవార్త, నవంబర్ 14**
నవీపేట్ మండలంలోని బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మగ్గారి హన్మాండ్లు ఆధ్వర్యంలో సోమవారం 69వ, అఖిల భారత సహకార వారోత్సవల్లో భాగంగా సంఘ ఆవరణలో ఏడు రంగుల సహకార జెండాను ఎగురవేసి సహకార గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు విజయ్,అంజాగౌడ్, ప్రదీప్ రావు,సీఈవో రమేష్, సహకార సిబ్బంది మొదలయ్య, మురళి, రాజేందర్, సంతోష్, రైతులు తదితరులు, పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థిని ఆత్మహత్య

**మాక్లూర్, ప్రభాతవార్త, నవంబర్ 14**



నిజామాబాద్ నగరంలోని హాస్టల్ భవనంపై నుండి దూకి విద్యా ర్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటన నిజామాబాద్ నగర శివారులోని ముబా రక్ నగర్ ప్రాంతంలో గల ఓ ప్రైవేట్ హాస్టల్ వద్ద ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది.విజయ్ ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న రామాయంపేటకు చెందిన అక్షిత (17) ఆత్మహత్య చేసుకోవడం నగరంలో కలకలం రేపింది.హాస్టల్ భవనం పైనుంచి దూకడంతో తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ విద్యార్థిని సోమవారం ఉదయం మృతి చెందింది. మాక్లూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అమ్మాయి మృతదేహానికి నిజామాబాద్ జిల్లా మార్చు రీలో పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని వారి తల్లిదండ్రులకు అప్ప గించారు. రామయణంపేటకు చెందిన ప్రదీప్ దంపతులకు ముగ్గు రు కుమార్తెలు. వీరిలో చిన్న కుమార్తె అక్షిత నిజామాబాదులో ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతుంది.ఇటీవల కుటుంబంలో కలహాలు రావడంతో తీవ్ర మనస్థాపానికి గురై,రాత్రి తల్లికి ఫోన్ చేసిన లిఫ్ట్ చేయక పోవడంతో ఈ ఘాతకానికి పాల్పడినట్లు సమాచారం.ఆదివారం రాత్రి భోజనం చేసే సమయంలో తల్లికి ఫోన్ మాట్లాడేందుకు పైఅంతస్తులోకి వెళ్ళింది. ఎంతకీ తన తల్లి ఫోన్ లిఫ్ట్ చేయక పోవడంతో,ఫోన్ కిందకు విసిరేసి ఆ భవనం పై నుండే కిందకు దూకి ఆత్మహత్యాకు పాల్పడింది.దీనిపై సమాచారం అందుకున్న నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ నరహరి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## రైతుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన

**బిక్కనుర్, ప్రభాతవార్త:**
ఈనెల 20వ తేదీ లోపు రైతుల సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు సోమవారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులో రోడ్లపై ఆరబోసిన వరి ధాన్యపు కుప్పలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యపు కొనుగోలులో అక్రమాలు జరిగితే చూస్తూ ఊరుకోబోమని ఈనెల 20వ తేదీ లోపు రైతుల సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు రెడ్డి గారి రమేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి. మండల ఉపాధ్యక్షుడు చిన్నోళ్ల శంకర్. అడిగే నర్సింలు, గ్రామ



నాయకులు సంజీవరెడ్డి, మెట్టు బాబు, దుర్గ గౌడ్,రాజేందర్,బాబు నరేందర్ రెడ్డి,నారాయణ,సంతోష్ రెడ్డి,అనిల్,బల్ల బాల్ లింగం, రమేష్ బిక్కనూరు పట్టణ అధ్యక్షుడు నర్సింలు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను పరామర్శించిన రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసు కొని, మాజీ ఎమ్మె ల్యే, రాష్ట్ర మహిళా సహ కార అభివృద్ధి సంస్థ చైర్మన్, మున్నూరు కాపు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల లలిత రాఘవేందర్ సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా గంప రాజవ్వ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, నిర్మల, మహిళ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపిపికి ఘనంగా సన్మానం

**నిజాంసాగర్ ప్రభాతవార్త:**



మండలంలోని బ్రహ్మన్ పల్లి గ్రామ గేట్ వద్ద అంజనాద్రి ఆలయంలో సోమవారం కార్తీక మాసాన్ని పురస్కరించుకోని సావ యాహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపిపి పట్లోల్ల జ్యోతి దుర్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయంలో ఎంపిపి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎంపిపికి ఆలయ అర్చకులు ప్రసాదం అందించారు. తర్వాత ఎంపిపిని గ్రామ పెద్దలు అరవింద్ రావు, అంజనాద్రి ఆలయ నిర్మాణకర్త పట్లోల్ల కిషోర్ కుమార్, ఆలయ అర్చకులు విశ్వంభర పంతులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

# తెలంగాణ వచ్చాకనే మౌళిక వసతులు మెరుగయ్యాయి

## సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి





**బాన్సువాడ నవంబర్14 ప్రభాతవార్త**

అభివృద్ధి కార్యక్రమాల్లో సభాపతి పోచన శ్రీనివాస్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. బాన్సువాడ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి బాన్సువాడ పట్టణంతో పాటు గ్రామీణ మండలం లోని బోర్లం గ్రామంలో పర్యటించారు. ముందుగా బాన్సువాడ పురపాలక సంఘం పరిధిలోని 13 వార్డులో పర్యటించిన స్పీకర్ పోచారం అభివృద్ధి పనులపై స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాకనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి చెందుతున్నాయని, మౌళిక వసతులు మెరుగు పడ్డాయని తెలిపారు. తరువాత బాలల దినోత్సవం సందర్భంగా ఆచార్య జయశంకర్ మినీ స్టేడియంలో జరుగు తున్న బాలోత్సవం ఉత్సవాలను వీక్షించారు. అనంతరం బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం తోర చెరువులో ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత చేప పిల్లలను విడుదల చేసారు. ఈసందర్భంగా మత్స్యకారులను ఉద్యేశించి స్పీకర్ పోచారం మాట్లాడుతూ నేను గత ప్రభుత్వంలో మత్స్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఢిల్లీ వెళ్లి ఎన్‌డిసిబి ద్వారా రుణం తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఉచిత చేప విత్తన సరఫరాను ప్రారంభించాం. విడుదల చేస్తున్న చేప పిల్ల ధర 1 రూపాయి, సంవత్సరానికి కిలో పెరిగితే వంద రూపాయలు. రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్ల రూపాయల ఖర్చుతో ఉచితంగా చేప పిల్లలను అందిస్తే మత్స్యకారులకు ఏడాదికి 10,000 కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుంది. గతంలో శ్రమ మత్స్యకారులుది లాభం దళారులది గా ఉండేది. దళారులు లేకుండా మీరే స్వంతంగా కష్ట పడి చేపలను పెంచి అమ్ముకోండి. కులవృత్తుల వారు స్వగ్రామం లోనే ఉపాది పొంది మంచిగా బతకాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యేశం. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.



# 'రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి'



**డిచ్‌పల్లి ప్రభాతవార్త 14 నవంబర్**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర 22వ మహాసభలను విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కోరారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ వద్ద తెలంగాణ యూనివర్సిటీ %ూణూఖ% ఆధ్వర్యంలో మాసవల పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ శాస్త్రీయమైన ఆలోచన కలిగిన పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం తెలంగాణ యూనివర్సిటీ సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, రాష్ట్ర మహాసభలు ఉద్యమాల గడ్డ అయిన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 1,2,3,తేదీలలో జరుపుకుంటుందని, విద్యారంగం లో వస్తున్న మార్పులపై , ప్రైవేట్ యూనివర్సిటీ లపై, జాతీయ నూతన విద్యా విధానం 2020 మరియు మరియు అనేక విద్యారంగా సమస్యలపై రాష్ట్ర మహాసభలలో లోతుగా చర్చించడం జరుగుతుందని, ఇప్పటికే ప్రభుత్వ యూనివర్సిటి లను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని , రాష్ట్రవ్యాప్త విద్యార్థి నాయకులు మహాసభలకు విచ్చేస్తారని అనేక చర్చలు జరుగుతాయని, కావున యూనివర్సిటీలో ఉన్నటువంటి ప్రొఫెసర్లు, మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు సంతోష్, ప్రసాద్. గంగూలీ. సలీం. విజయ్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా యువత పనిచేయాలి



**నందిపేట్, ప్రభాతవార్త, నవంబర్ 14**

నందిపేట్ మండల కేంద్రంలో టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు పొద్దుటూరు అభిలాష్ రెడ్డి ఆధ్వర్యంలో తెరాస యువజన విభాగం కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్మూర్ ఎమ్మెల్యే, పియుసి చైర్మన్,జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరియు ఆరోగ్య సేవలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే జీవన్ రెడ్డీ గెలుపే లక్ష్యంగా యువజన విభాగం నాయకులు,కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని గెలిపించి రాష్ట్ర మంత్రిగా చూడాలని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షుడు ప్రశాంత్, సురేష్, సాగర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సాముహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నిజాంసాగర్ నవంబర్ 14, ప్రభాతవార్త:**

నిజాంసాగర్ మండలంలోని బ్రహ్మన్ పల్లి గ్రామ గేట్ వద్ద శ్రీఅభయాంజనేయ స్వామి( ఏకశీల) ఆలయంలో సోమవారం కార్తిక మాసాన్ని పురస్కరించుకోని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగంపేట్ పీఠాశ్వరులు శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో 108 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రం లోని సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలోని కుటుంబ సమేతంగా సత్య నారా యణ స్వామి వ్రతాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కుంకుమార్చన, అభిషేకం పూజ తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంజనాద్రి ఆలయ ధర్మకర్త పట్లోల్ల కిషోర్ కుమార్, ఆయా గ్రామ సర్పంచ్ లు,ఎంపిటిసి మహిళలు పాల్గోన్నారు.

# పెద్ద మల్లారెడ్డిలో ఘనంగా సొసైటీ వారోత్సవాలు





**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలోని పెద్దమల్ల రెడ్డి గ్రామంలో సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో 69వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్ సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగిల్ విండో సొసైటీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులకు లబ్ధి చేకూరే పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ సీఈవో మోహన్ గౌడ్, రైతులు పాల్గొన్నారు

**అంతంపల్లి సింగిల్ విండో సొసైటీ కార్యాలయంలో..**

మండలంలోని అంతంపల్లి సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి సొసైటీ వారోత్సవాలను పురస్కరించుకొని సహకార జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మధుమోహన్ రెడ్డి, ఎంపీటీసీ మంజుల సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ జీడి గోపాల్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏబీవీపీ సభ్యత్వ నమోదు



**డిచ్‌పల్లి ప్రభాతవార్త**

ఏబీవీపీ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక డిచ్పల్లిలోని ఎస్విఆర్ ఇంటర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏబీవీపీ సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బచ్చనబోయిన శివ, నాయకులు నవీన్ ప్రమోద్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి ప్రజాసేవ బాటలోనే తనయుడు...

# నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ



**భిక్కనూర్, ప్రభాతవార్త :**

తన తండ్రి చేస్తున్న ప్రజాసేవ బాటలోనే తనయుడు కూడా ప్రజాసేవ చేస్తూ పలువురు ప్రశంసలు అందుకుంటున్నాడు. మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందన ఎంపీటీసీ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్యామల చంద్రకాంత్ రెడ్డి కుమారుడు రామకృష్ణారెడ్డి సోమవారం దక్షిణ కాశీ శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయం వద్ద ఉన్నా చలిలో ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు, బిక్షాటన చేస్తున్న వారికి తల్లిదండ్రుల చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు. మద్ది రామకృష్ణారెడ్డి హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ తన వేతనంలో కొంత భాగాన్ని ప్రజా సేవకు ఖర్చు చేయడాన్ని గమనించిన పలువురు అభినందించారు.

# అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు





**బోధన్, నవంబర్14 ప్రభాతవార్త :**

బాలల దినోత్సవం పురస్కరించుకుని బోధన్ పట్టణంలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవం, బాలల దినోత్సవం సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని నవిపేట్, రెంజల్, ఎడపల్లి, బోధన్ మండలాల తో పాటు పట్టణంలోని వివిధ పాఠశాల, కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమోంటో లు బహుకరించి, సత్కరించారు. ఈ సందర్భంగా ఆయేషా ఫాతిమా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు, ఆట పాటలలో కూడా ముందుండాలని, ఉన్నతంగా చదివి మంచి భవిష్యత్తును పొందాలని సూచించారు. వివాహం జరిగిన తర్వాత కూడా చదువు ఆపకుండా కొనసాగించేలా పిల్లల తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణ వేసి, చేసిన నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులతో కలిసి ఆయేషా ఫాతీమా, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితా యాదవ్ లు బంజారా పాటలో స్టెప్పులేస్తూ ఉత్సాహంగా డ్యాన్స్ చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, బోధన్ ట్రస్మా ప్రతినిధులు కిషోర్, దిగంబర్ లు ఆయేషా ఫాతీమా ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కిరణ్ కుమార్, మండల విద్యాధికారిణి శాంతా కుమారి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వి.ఆర్.దేశాయ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సోహైల్, ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ, కౌన్సిలర్లు శ్రీకాంత్ గౌడ్, పిట్ల సత్యం, జావీద్, తెరాస పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రవీందర్ యాదవ్, రహ్మాన్, శంకర్ గౌడ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

**సిరికొండ ప్రభాతవార్త**

సిరికొండ మండలంలోని సిరికొండ గ్రామంలో మరియు పందిమడుగు, చీమన్‌పల్లి గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించిన లిరాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ రూరల్ శాసన సభ్యులు శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ గారు మరియు జిల్లా యువ నాయకుడు జిల్లా పరిషత్ హార్దిక ప్రణాళిక సంఘ సభ్యులు, జడ్పిటిసి, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ గారు గార్లు పాల్గొన్నారు. తెరాస నాయకుడు సిరికొండ గ్రామానికి చెందిన లికీర్తిశేషులు లితోట పెద్ద రాజన్న గారులి, గాండ్ల రాజేందర్ గారు, పందిమడుగు గ్రామానికి చెందిన, సుక్క పెద్ద నరసయ్య గారు, సుక్క రాములు గారు, చిమన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కీర్తిశేషులు మలవత్ లింబవ గారులి వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇటీవల అనారోగ్యా కారణంగా మరణించిన విష యం తెలుసుకొని నేడు వారి వారి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం లిఎమ్మెల్యే గారు మాట్లాడుతూలి.. మరణించిన కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటామని పార్టీపరంగా కుటుంబాలను ఆదుకుంటామని, ఆయన అన్నారు. వారి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. తదినంతరం..సిరికొండ మండలంలోని చీమన్ పల్లి గ్రామంలో చార్వక విద్యాలయంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా,కల్మషం లేని మనసు చిరునవ్వుల తేజస్సు చిన్నారుల సొంతం పసి మొగ్గల బంగారు భవిష్యత్తు వెలుగుమయం కావాలని కోరుకుంటూ చిన్నారులందరికీ "బాలల దినోత్సవ" శుభాకాంక్షలు లిఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌లి తెలిపారు. అనంతరం చీమన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ జగదంబ ఆలయ పనులను పర్యవేక్షించారు, అనంతరం అధికారులకు ఫోన్లో మాట్లాడి ఆలయాన్ని తొందరగా పూరి చేయాలని అధికారులను ఆదేశించారు, తదినంతరం అదే గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆలయం నిర్మిస్తున్న సందర్భంగా ఆలయ స్థల పరిశీలన చేశారు, అక్కడున్న అధికారులతో, సమీక్షించారు ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తొందరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం సిరికొండ మండలం చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ సంగీత రాజేందర్ గారు, స్థానిక జడ్పిటిసి మన్సింగ్ నాయక్ గారు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గారు, కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ కోర్వ దేవేందర్ గారు, టిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, స్థానిక సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**బోధన్, నవంబర్14 ప్రభాతవార్త :-**

బోధన్ పట్టణంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి ఆధ్వర్యంలో పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంచి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కమర్ అహ్మద్, కౌన్సిలర్లు శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, జావీద్, కాంగ్రెస్ నాయకులు దాము, చిన్నారులు, తదితరులున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలి

## బోధన్ ఎమ్మెల్యే షకీల్

**బోధన్, నవంబర్14 ప్రభాతవార్త :**

నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి తోడ్పాటు నందించాలని బోధన్ ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో శాసనసభ్యుడు మహమ్మద్ షకీల్ అమెర్ బోధన్ నియోజకవర్గ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి బోధన్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిధులను మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత నిధుల మంజూరు విషయంపై సంబంధిత పంచాయతీ రాజ్, మున్సిపల్, రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, దేవాదాయ ధర్మదాయ, ఆరోగ్య శాఖ మంత్రులను కలిసి, నిధుల మంజూరు కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారని ఎమ్మెల్యే షకీల్ తెలిపారు. ఈ సందర్భంగా నవంబర్ 21న సాలూర నూతన మండల కేంద్ర ప్రారంభానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ కవిత విచ్చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు గిర్ధవర్ గంగారెడ్డి, నర్సింగ్ రావు, బుద్దె రాజేశ్వర్, జి. శరత్, నర్సయ్య, కోట గంగారెడ్డి, తెడ్డు పోశెట్టి, ఎం.ఏ రజాక్, ప్రవీణ్, రమేష్, నానా పటేల్, కృష్ణ ప్రసాద్, ముత్తరెడ్డి, అశోక్ పటేల్, గణేష్ పటేల్ తదితరులు ఉన్నారు.



# బంగారు మైసమ్మ మందిరం నిర్మాణం పనులు ప్రారంభం

**నిజామాబాద్, ప్రభాతవార్త**

సీతారాం నగర్ కాలనీలో పిఎఫ్ ఆఫీస్ వెనకాల మందిర పనులు ప్రారంభం జరిగినవి. ఇట్టి కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా :- పట్నం విక్రమ్ గౌడ్ ( కార్పొరేటర్ ), అధ్యక్షులుగా:- (మారుపాక కిషన్), రాథోడ్ వెంకట్ రాములు, బి.సతీష్ కుమార్, గాండ్ల సతీష్, పి. రాజేశ్వర్, మరియు సీతారాం నగర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# బాలల దినోత్సవంలో సభాపతి

**నిజామాబాద్, ప్రభాతవార్త**

బాన్సువాడలోన్ని మిని స్టేడేయం లో బాలల దినోత్సవం సందర్భంగా జరిగినా బాల్ దినోత్సవం కార్యక్రమం లో పాల్గొన్న గౌరవనీయులు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు. పిల్లలు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాలుకోవాలని అని అన్నారు.

